

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 07-11-2025 | సంపుటి - 25 | సంచిక -172 | రూ : 4 | పేజీలు: 8


## పార్టీ ముఖ్య నాయకులకు
# సీఎం కీలక ఆదేశాలు



2లో

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలని సూచన
- మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి
- ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని సూచన

## ఈనెల 21న తిరుమలకు
# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



2లో

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష

## డ్రగ్, గన్ కల్చర్‌కు
# కేటీఆరే మూలం

### : మంత్రి తుమ్మల విమర్శలు



2లో

- రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి ఆగలేదన్న తుమ్మల
- పారిశ్రామికవేత్తలు వెళ్లిపోతున్నారన్నది అవాస్తవమని వ్యాఖ్య
- ఎన్నికల ఫలితాలు చూసైనా బీఆర్ఎస్ నేతలు మారాలని హితవు

## వరుస ప్రమాదాలపై
# సీఎం చంద్రబాబు ఆవేదన

### వ్యవస్థాగత లోపాలపై కీలక వ్యాఖ్యలు



2లో

- కొన్ని రాష్ట్రాల నామమాత్రపు రిజిస్ట్రేషన్లతోనే అసలు సమస్య అన్న సీఎం
- టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చన్న చంద్రబాబు
- కాశీబుగ్గ ఘటన క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని స్పష్టీకరణ
- ప్రమాదాల నివారణకు పటిష్ట రెగ్యులేటరీ అథారిటీ అవసరమన్న ముఖ్యమంత్రి
- ప్రజల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



2లో

## ప్రపంచకప్ విజేతలకు
# టాటా కానుక..

- జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రా కారు బహుమతి
- త్వరలో విడుదల కానున్న కారు మొదటి బ్యాచ్‌ను క్రీడాకారిణులకు కేటాయింపు
- మహిళా జట్టును అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## చట్టాన్ని అమలు చేయడమే కాదు.. దాని ఆత్మను అర్థం చేసుకోవాలి



- ప్రొబేషనరీ డీఎస్పీల శిక్షణ ప్రారంభంలో డీజీపీ శివధర్‌రెడ్డి

హైదరాబాద్: దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్న తెలంగాణ పోలీస్‌శాఖ స్థాయిని నిలుపుకోవాల్సిన బాధ్యత ప్రొబేషనరీ డీఎస్పీలపైనా ఉందని డీజీపీ బి.శివధర్‌రెడ్డి సూచించారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్, సీఐసెల్, టీజీసీఎస్‌బీ, **తరువాయి 2లో**

# గస్తీ అన్నారు.. గప్‌చుప్‌గున్నారు




- 1170 మంది సిబ్బందితో హైవే గస్తీ ఏర్పాటుకు గత ప్రభుత్వం నిర్ణయం
- ఇప్పటికీ కార్యరూపం దాల్చని ప్రతిపాదన
- రోడ్డుప్రమాద మరణాల నియంత్రణలో నిర్లక్ష్యం

హైదరాబాద్: రోడ్డు ప్రమాద క్షతగాత్రుల ప్రాణాలు కాపాడే లక్ష్యంతో రాష్ట్రంలో ఏర్పాటు చేయతలపెట్టిన 'హైవే పెట్రోలింగ్' ఊసు లేకుండా పోయింది. రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్ర, ఇతర ప్రధాన రహదారుల్లో నిరంతర గస్తీ వ్యవస్థ ఆరంభించకుండానే ఆగిపోయింది. రోడ్డు ప్రమాదాల నియంత్రణ మొదలుకొని క్షతగాత్రులకు తక్షణ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ వ్యవస్థ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో సుమారు 4 ఏళ్ల క్రితం ప్రతిపాదించినప్పటికీ ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడం గమనార్హం.

### ఏం చేయాలి..

రోడ్డు ఇంజినీరింగ్ లోపాలను గుర్తించి సవరించడం.. నిత్యం గస్తీ నిర్వహిస్తూ రహదారులపై వాహనాలు ఆగిపోకుండా చూడటం.. ఒకవేళ రోడ్డుప్రమాదం సంభవిస్తే వీలైనంత తొందరగా క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించడం.. మృతులకు, క్షతగాత్రుల కుటుంబాలకు బీమా సదుపాయం అందేలా చేయడం.. ఈ వ్యవస్థ కార్యరూపం దాల్చకుండానే ఆగిపోయింది. వాస్తవానికి హైవే పెట్రోలింగ్ వ్యవస్థ కోసం గతంలో దాదాపు రూ.30కోట్లు మంజూరు చేశారు. అందులోంచి సుమారు రూ.7కోట్లను ఇతర అవసరాలకు మళ్లించినట్లు తెలుస్తోంది. పొరుగునే ఉన్న మహారాష్ట్రలో ఇలాంటి వ్యవస్థ సత్ఫలితాలిస్తున్నా తెలంగాణలో ఇంకా ప్రారంభించేందుకే మీనమేషాలు లెక్కిస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డుప్రమాదాల్లో రోజుకు సగటున 20 మంది వరకు మరణిస్తున్నారు. 2024లో 7949 మంది చనిపోగా.. ఈఏడాది జులై వరకు 4625 మంది మృత్యువాత పడ్డారు. తెలంగాణలో మునుపెన్నడూ లేనిరీతిలో గతేడాది దాదాపు 26వేల రోడ్డుప్రమాదాలు సంభవించడం గమనార్హం. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో వాహనాలు అతివేగంతో వెళ్తుండటం ప్రమాదతీవ్రతను పెంచుతున్న నేపథ్యంలో పోలీస్, రహదారి భద్రత విభాగం యంత్రాంగం కొంతమేర నియంత్రణ చర్యలకు ఉపక్రమించింది.

# ప్రపంచకప్ విజేతలకు టాటా కానుక.. ఒక్కొక్కరికీ సరికొత్త సియెర్రా కారు

ఢిల్లీ, నవంబర్ 06 : ఐసీసీ మహిళల ప్రపంచకప్‌ను తొలిసారి గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలతో పాటు కానుకల వర్షం కురుస్తోంది. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ జట్టులోని ప్రతి క్రీడాకారిణికి తమ సరికొత్త 'టాటా సియెర్రా' ఎస్‌యూవీని బహుమతిగా అందిస్తున్నట్లు ప్రకటించింది. త్వరలో మార్కెట్లోకి రానున్న ఈ వాహనం మొదటి బ్యాచ్‌ను పూర్తిగా మహిళా జట్టుకే కేటాయించడం విశేషం. ఈ సందర్భంగా టాటా మోటార్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. "లెజెండ్స్ మీట్స్ లెజెండ్స్. భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన అద్భుతమైన ప్రపంచకప్ విజయాన్ని పురస్కరించుకుని, జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రాను బహుమతిగా అందిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. క్రీడాకారిణులందరికీ టాప్‌ఎండ్ మోడల్ కార్లను అందించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

*** రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రపంచకప్ విజేతలు**

మరోవైపు ప్రపంచకప్ విజేతలు గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రీడాకారులందరి సంతకాలతో కూడిన జెర్సీని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ప్రపంచకప్ ట్రోఫీని కూడా రాష్ట్రపతికి చూపించారు. భారత జట్టును అభినందించిన ద్రౌపది ముర్ము, వారు చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని యువతరానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. "ఈ జట్టు యావత్ భారతదేశానికి ప్రతిబింబం. విభిన్న ప్రాంతాలు, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చినా వారంతా ఒక్కటే 'టీమ్ ఇండియా' అని రాష్ట్రపతి కార్యాలయం ట్వీట్ చేసింది. కాగా, ఈ జట్టు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిసిన విషయం తెలిసిందే. గత వారం నవీ ముంబైలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, భారత మహిళల జట్టు తమ మొట్టమొదటి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

### ఈనెల 21న..
## తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తిరుమల, నవంబర్ 06: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

## వరుస ప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆవేదన..

అమరావతి, నవంబర్ 06 : తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన వరుస ఘోర ప్రమాదాలపై ఏపీ చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు, కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కేవలం విచారం వ్యక్తం చేయడమే కాకుండా ఈ ప్రమాదాల వెనుక ఉన్న వ్యవస్థాగత లోపాలు, పాలసీపరమైన సమస్యలను ఆయన ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టెక్నాలజీని వాడుకోవాలని, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పాలసీ లోపాల వల్లే ఘోరాలు**

కర్నూలు బస్సు ప్రమాదంపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న సంక్లిష్టతలను ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పర్మిట్లు ఇస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు నామమాత్రపు ఫీజులతో వాహన రిజిస్ట్రేషన్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "కర్నూలులో ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్టర్ అయింది. తెలంగాణ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. ప్రమాదం జరిగింది ఏపీలో, బస్సు వెళ్లేది కర్ణాటకకు. కానీ చనిపోయింది తెలుగువారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రమాదాన్ని ఎలా చూడాలి?" అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ తరహా పాలసీ లోపాలపై చర్చించి సరిదిద్దకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

*** కాశీబుగ్గ ఘటనకు అధికారుల వైఫల్యమే కారణం**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ, ఇది స్పష్టంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని అన్నారు. ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేయడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని అభిప్రాయపడ్డారు. "అక్కడి సీఐ, ఎస్సైకి తెలియకుండా ఇంత పెద్ద ఘటన ఎలా జరిగింది? క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపం ఎక్కడ జరిగింది?" అని ఆయన నిలదీశారు. తెలంగాణలోని చేవెళ్ల బస్సు ప్రమాదంలోనూ భారీ ప్రాణనష్టం జరగడంపై విచారం వ్యక్తం చేశారు.

*** పటిష్ఠమైన వ్యవస్థ అవసరం**

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం స్పందించడమే కాకుండా, అవి మళ్లీ జరగకుండా చూడటమే ప్రభుత్వాల బాధ్యత అని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం పటిష్టమైన రెగ్యులేటరీ అథారిటీ, స్పష్టమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (SOP) ఉండాలని నొక్కిచెప్పారు. ప్రమాదాల్లో ఎక్కువగా నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలం
## మంత్రి తుమ్మల విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 06 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పెరిగిన డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలమంటూ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేస్తున్న 'బాకీ కార్డు' ప్రచారాన్ని తిప్పికొడుతూ, బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు, రాష్ట్రంపై పెట్టిన లక్షల కోట్ల అప్పుల సంగతేంటని నిలదీశారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత 20 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రేవంత్ రెడ్డి పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి వెళ్లిపోతున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తుమ్మల తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, రోజూ ఎందరో పారిశ్రామికవేత్తలు కొత్త పెట్టుబడులతో తెలంగాణకు వస్తున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇటీవలి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను గుర్తుంచుకోవాలని తుమ్మల హితవు పలికారు. "పదేళ్ల బీఆర్ఎస్ పాలనను చూసిన ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారు. అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు..
## పార్టీ ముఖ్య నాయకులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 06 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీ ముఖ్య నాయకులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మరియు అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓటింగ్‌కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొత్తం మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కూడా గత నెల 31 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్డు షోలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో క్షేత్రస్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్షించినట్లు సమాచారం.

## జూబ్లీహిల్స్‌లో బలగాలని దించండి

హైదరాబాద్, నవంబర్ 06 : కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని సీఈసీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున, పోలీసులు ఎన్నికలలో పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కూడా సీఈసీకి ఫిర్యాదు చేసింది. పోలింగ్ రోజున మజ్లిస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ఓట్ల రిగ్గింగ్, దొంగ ఓట్లకు పాల్పడే అవకాశం ఉందని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేసింది. పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తక్షణమే కేంద్ర బలగాలను నియమించాలని కోరింది.

*** రేవంత్ రెడ్డిపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు**

ఎన్నికల ప్రచారం సమయంలో ముస్లింలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, షకీల్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిశారు.

### క్రికెటర్ హర్లీన్ డియోల్ చిలిపి ప్రశ్న..
## నేను అవేమీ పట్టించుకోనన్న ప్రధాని మోదీ

ఢిల్లీ, నవంబర్ 06 : భారత మహిళల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన అధికారిక సమావేశంలో ఒక సరదా సంఘటన చోటుచేసుకుంది. టీమిండియా బ్యాటర్ హర్లీన్ డియోల్ అడిగిన ఒక అనూహ్యమైన ప్రశ్నతో అక్కడ వాతావరణం ఒక్కసారిగా నవ్వులతో నిండిపోయింది. సీరియస్‌గా సాగుతున్న చర్చను హర్లీన్ తనదైన శైలిలో తేలికపరిచారు. వివరాల్లోకి వెళితే... ప్రపంచకప్ విజేత జట్టును అభినందించేందుకు ప్రధాని మోదీ వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హర్లీన్ డియోల్ ఎప్పుడూ ఉత్సాహంగా, నవ్వుతూ ఉంటుందని, ఒత్తిడిలోనూ వాతావరణాన్ని తేలికగా మార్చేస్తుందని ప్రశంసించారు. ప్రధాని మాటలకు స్పందించిన హర్లీన్, వెంటనే ఆయన్నే ఒక ప్రశ్న అడగాలనుకుంది. క్రికెట్‌కు సంబంధించిన ప్రశ్న అడుగుతుందని అందరూ భావిస్తున్న తరుణంలో ఆమె ఊహించని ప్రశ్న వేసింది. "సర్, మీ చర్మం ఎప్పుడూ మెరుస్తూ ఉంటుంది. దయచేసి మీ స్కిన్‌కేర్ రొటీన్ ఏంటో చెప్పగలరా?" అని హర్లీన్ అడిగింది. ఆమె ప్రశ్న వినగానే ప్రధానమంత్రి సహా అక్కడున్న వారంతా ఒక్కసారిగా గట్టిగా నవ్వేశారు. ఆ ప్రశ్నకు ఆశ్చర్యపోయినప్పటికీ నవ్వుతూనే స్పందించిన మోదీ, "నేను అలాంటి విషయాల గురించి పెద్దగా ఆలోచించను" అని బదులిచ్చారు. అదే సమయంలో జట్టులోని మరో క్రీడాకారిణి వెంటనే అందుకుని, "సర్, అది ఈ దేశంలోని కోట్ల మంది ప్రజల ప్రేమే!" అని అనడంతో మరోసారి నవ్వులు విరిశాయి. ఈ సరదా సంభాషణలో జట్టు హెడ్ కోచ్ అమోల్ మజుందార్ కూడా పాలుపంచుకున్నాడు. "చూశారుగా సర్, ఇలాంటి వ్యక్తిత్వాలతో నేను వ్యవహరించాల్సి వస్తోంది. అందుకే నా జుట్టు తెల్లబడిపోతోంది" అని ఆయన సరదాగా వ్యాఖ్యానించడంతో సమావేశంలో మరింత సందడి నెలకొంది.

## వన్ విజన్‌వన్ డైరెక్షన్.. ఇదే ప్రభుత్వ విధానం: చంద్రబాబునాయుడు

హైదరాబాద్, నవంబర్ 06 : 'వన్ విజన్‌వన్ డైరెక్షన్' ప్రభుత్వ విధానమని, దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పనిచేయాలని నిర్దేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో డేటా ఆధారిత పాలనపై ముఖ్యమంత్రి నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. డేటా ఆధారంగా పాలన ఏ విధంగా చేపట్టాలి? సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవచ్చు? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏ విధంగా అందించవచ్చనే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను. నెలవారీ, త్రైమాసికాల వారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

*** సమాచార సేకరణ-క్రోడీకరణతో మెరుగైన సేవలు**

"ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజన్ డేటా అంతా క్రోడీకరించాం. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలి. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు డేటా లేక్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే విశ్లేషించి తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ముందుగా అంచనాలు వేయడం, దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం అనేది సాంకేతికత ద్వారా సాధ్యం అవుతోంది. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. నిధుల వ్యయం సమర్థంగా జరగాలి. ప్రస్తుతం ఇఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయి. అయితే ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న ప్రశ్న. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితి అంతా మారిపోవాలి. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్థంగా వినియోగించాలి.

## చట్టాన్ని అమలు చేయడమే కాదు.. దాని ఆత్మను అర్థం చేసుకోవాలి

హైదరాబాద్: దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్న తెలంగాణ పోలీస్‌శాఖ స్థాయిని నిలుపుకోవాల్సిన బాధ్యత ప్రొబేషనరీ డీఎస్పీలపైనా ఉందని డీజీపీ బి.శివధర్‌రెడ్డి సూచించారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్, సీఐసెల్, టీజీసీఎస్‌బీ, ఈగల్ వంటి ప్రత్యేక విభాగాల ద్వారా ఆధునిక పోలీసింగ్‌లో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ప్రొబేషనరీ డీఎస్పీల శిక్షణను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ''దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ పోలీస్ కుటుంబంలోకి అడుగుపెడుతున్న 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలతో అతి పెద్ద బ్యాచ్ మీదే. పోలీస్ అధికారి అంటే కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా దాని ఆత్మను అర్థం చేసుకోవాలి.

# 12న జరిగే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

* **కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్‌లో జరిగే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని కోరారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్‌మేళా నిరుద్యోగల పాలిట వరంగా మారుతుందని, ఆర్ధికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఓ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్‌వేర్, ఫార్మసీ కంపెనీలతోపాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని ఎంఎల్ఏ చెప్పారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా నేరుగా హాజరై స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే విధంగా టోకెన్‌పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖుల చేతుల మీదుగా అందిస్తారని వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాబ్‌మేళా గురించి జిల్లాలోని 40 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని, అధికారులు ఇందుకు సంబంధించి ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని తెలిపారు. అనంతరం జాబ్ మేళా ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. తహశిల్దార్ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మురళీధర్, సింగరేణి ఎస్‌ఓటు జిఎం కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, జాబ్ మేళా కో-ఆర్డినేటర్ చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ మధు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, జి వీరస్వామి, తహశిల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీఎస్పీ బలోపేతానికి ఆర్థికంగా సహకరించాలి

* **జనకళ్యాణ్ దివాస్ ప్రారంభం**
* **తగరం సుభాష్ చంద్రబోస్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బీఎస్పీ పార్టీ బలోపేతానికి ఆర్థికంగా సహకారం అందించాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ కోరారు. మునుగోడు నియోజకవర్గంలో జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామంలో గురువారం ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని బహుజన ఉద్యోగుల వద్ద విరాళాలను సేకరించారు. అదేవిధంగా గ్రామస్తుల నుంచి విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలు పార్టీ బలోపేదానికి తన వంతుగా కృషిచేయడం సంతోషంగా ఉందన్నారు. 2026, జనవరి 15వ తేదీ వరకు జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి కత్తుల పరమేష్,నియోజకవర్గం కోశాధికారి మాధ రమేష్, చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు గడ్డమీది బాబు, లింగస్వామి, కోలుకుల పల్లి వెంకటేష్ బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ స్థాయి నాయకులు నరసింహ, తరుణ్, సాయితేజ, కోలుకులపల్లి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిర పోస్టర్ ఆవిష్కరణ



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే మెగా రక్తదాన శిబిరం పోస్టర్‌ను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ ఆదివారం కొత్తగూడెం సింగరేణి హైస్కూల్‌లో జరగబోయే రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని, సమాజ సేవను ప్యాషన్‌గా అలవాటు చేసుకోవాలని సూచించారు.మంచి పనులు చేసే వారికి ఎల్లప్పుడూ పోలీస్ విభాగం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు బాలు ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్, సభ్యులు రాజేష్, జుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యుని మాతృమూర్తి మృతి

* **కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్**



చందూరు, ప్రజాస్ఫూర్తి: చందూరు మండలం కొండాపురం గ్రామం ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యుడు రవి తల్లి చామకూరి పెద్ద ఇందిరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ఫౌండేషన్ సభ్యుల చేత కుటుంబానికి గురువారం రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసిబి దాడులు

* **ఏకకాలంలో ఆఫీసు మొత్తాన్ని ఆధీనంలోకి తీసుకున్న ఏసిబి అధికారులు**

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : సురారం లోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసిబి దాడులు చేపట్టారు. సూరారం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో డాక్యుమెంట్స్ రైటర్స్ లేనిదే రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగట్లదవే వరుస పిర్యాదుల నేపథ్యంలోనే గురువారం సురారం సబ్ రిజిస్ట్రార్ పై తనీఖీలు నిర్వహించినట్టు హైదరాబాద్ ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజల నుండి వచ్చిన కంప్లైంట్ లకు బలం చేకూరే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనీఖీలు చేసే సమయంలో 15 మందికి పైగా డాక్యుమెంట్ రైటర్స్ ఆఫీస్ లోనే స్లాట్ బుకింగ్ కన్న పదుల సంఖ్యలో ఎక్కువ డాక్యుమెంట్స్ తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు. ఒక డాక్యుమెంట్ రైటర్ వద్ద దొరికిన 10వేల రూపాయలు ఎక్కడినుండి వచ్చాయో అన్నకోణంలో దర్యాప్తు చేస్తున్నామని,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ ఉండడంపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.

### మోడల్ కాలనీ చీకట్లో పంచాయతీ అధికారులు నిద్రలో

## చీకట్లో నడుస్తున్న ప్రజలు నిర్లక్ష్యంగా పంచాయతీ

దమ్మపేట, ప్రజాస్ఫూర్తి: దమ్మపేట మండల కేంద్రంలలోని బస్సు స్టాండ్ వెనకాల ఉన్నా మోడల్ కాలనీ ఏర్పడి సుమారు 12 ఏళ్లు పైగా అవుతున్న ఈ కాలిని ని పట్టించుకొనే వాళ్ళు ఎవరు లేరు. ఈ కాలనీ విధుల్లో ఇల్లు కన్నా ఎక్కువగా అడ్డదిడ్డంగా పెరిగేనా పిచ్చి చెట్లు ఎక్కువగా ఉన్నాయి చిన్న పిల్లలు ముసలి వాళ్ళు ఉన్నా ఇంటి వాళ్ళు దోమలు పాములు భయం ఆ పిచ్చి చెట్లను వాళ్లే బాగుచేసుకువటం తప్పు, పంచాయతీ వాళ్ళు వచ్చి శుభ్రం చేసిన రోజు లేదు అని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఈ కాలిని ఇన్ని సవంత్సరాలు నుచ్చి ఉన్నా ఒక వీధిలో మాత్రం కాలనీ ఏర్పడిన రోజు నుంచి ఈరోజు వరకు ఆ వీధిలో వీధి లైట్లు లేక పోవటం కొన్నిచోట్ల ఉన్న అవి వెలుగునివ్వకపోవడం. ఇది ఎంత వరకు నాయం అంటున్న కాలనీ జనం. ఈ సమస్య లను పంచాయతీ వాళ్ళ దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్లిన పంటించుకొనే నాధుడే లేరు అంటున్న. మోడల్ కాలనీ వాసులు..






## జాతీయస్థాయి మల్లఖంబ్ పోటీలకు ఎంపిక కావడం సంతోషం

**: రాష్ట్రస్థాయి మల్లఖంబ్ పోటీలలో ట్రినిటీ విద్యార్థుల ప్రతిభ**

**- ఉజ్జిని మంజుల**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ట్రినిటీ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి మల్లఖంబ్ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉందని ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల అన్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మల్లఖంబ్ పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రాష్ట్రస్థాయి మల్లఖంబ్ పోటీలలో ట్రినిటీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 17, అండర్ 14 బాలుర, బాలికల విభాగాలలో జాతీయ ఎంపికయ్యారన్నారు. అండర్ 17(బాలుర) విభాగంలో శ్రీ హర్ష, (బాలికల) విభాగంలో స్టాండ్ బై చిత్రాక్షి, అక్షిత, అండర్ 14(బాలుర) విభాగంలో బి. చరణ్ సాయి, సిహెచ్. విగ్నేష్, స్టాండ్ బై యన్.వేద మానస్, (బాలికల) విభాగంలో స్టాండ్ బై కే.ఆకాంక్షలు ఎంపికయ్యారని తెలిపారు. జాతీయస్థాయి మల్లఖంబ్ పోటీలలో ట్రినిటి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చాటుతారని ఆకాంక్షించారు. మల్లఖంబ్ పోటీలలో జాతీయ స్థాయిలో తమ పాఠశాలకు పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

* **మల్లఖంబ్ టీం ఛాంపియన్షిప్**

అదేవిధంగా మల్లఖంబ్ టీం ఛాంపియన్షిప్ పోటీలలో ట్రినిటీ విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 17(బాలుర) ఛాంపియన్షిప్ విభాగంలో నల్లగొండ జిల్లా ప్రధమ స్థానం, అండర్ 17(బాలికల) విభాగంలో నల్గొండ ప్రధమ స్థానంలో నిలిచింది. అండర్ 14(బాలికల) విభాగంలో నల్లగొండ జిల్లా ద్వితీయ స్థానం, అండర్ 14 (బాలుర) విభాగంలో నల్గొండ ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కే వి బి కృష్ణ రావు, మల్లఖంబ్ సమన్వయకర్తలు అనూష, మౌనిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అయినా గోపాల్, కిరణ్, వెంకటేష్, నరేష్, కృష్ణమోహన్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* **బాలానగర్ ఏసిపి పి. నరేష్ రెడ్డి**




జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ ఏసిపి పి. నరేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించినటువంటి సైబర్ సేఫ్టీ డే లో భాగంగా గురువారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి శ్రీ విద్య జూనియర్ కళాశాల విద్యార్థులు దాదాపు 500 మంది ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించే ప్లకార్లను చూపుతూ సైబర్ నేరాల నుంచి అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీఆర్ కన్వెన్షన్ లో 500 మంది విద్యార్థులకు నిర్వహించినటువంటి అవగాహన సదస్సుకు బాలానగర్ ఏసిపి పింగళి నరేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ,ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కలిగించడానికి కొన్ని సూచనలు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థులు అలాగే కళాశాల సిబ్బంది అడిగిన ప్రశ్నలను సరైన రీతిలో వివరించి సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగించే విధంగా పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ , డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ధనుంజయ , ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుణ నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్ లో, శ్రీ కామాక్షి సమేత ఏకాంమ్రనాధ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవాలయ పుణ నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రుద్ర హోమం, చండీ హోమం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఆలయ పునర్ నిర్మాణం చాలా చక్కగా జరిగిందన్నారు. దేవాలయ పుణ నవగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా యజ్ఞ, యాగాలు, మహా కుంభాభిషేకాలు నిర్వహిస్తూ, మాణిక్య నగర్ బస్తివాసులనే గాక,చుట్టు ప్రక్కల కాలనీ, బస్తి వాసులను కలుపుకొని పోతూ, ఆధ్యాత్మికను పెంపొందిస్తున్న మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు రాజేష్, ఖలీల్, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్,నాగరాజ్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మధు, జయేందర్ రెడ్డి, ఆలయ కమిటీ: సురేష్, రఘునాథరెడ్డి, గోపాల్ రెడ్డి, సలహాదారులు ఇంద్రసేనారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, భీమప్ప, కాలనీ సీనియర్ సిటిజన్లు పోచయ్య, కేవీఆర్ ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాస చార్యులు, మాణిక్య నగర్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకంటే సమ్మె తథ్యం..

* **బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్.**

ప్రజా స్ఫూర్తి, ఇల్లందు : ఉదయం గుర్తింపు సంఘం ఏఐటి యున్ ఆధ్వర్యంలో చెఓసి, జెకెఒసి, ఎస్పీసీ ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్ సివిల్ డిపార్ట్మెంట్, సిహెచ్పి, ఏరియా హస్పిటల్ లవద్ద కార్మికులు నాయకులు ధర్నాలు నిర్వహించారు. అయా గని అధికారులకు వినతిపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎండి సజీర్ అహ్మద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కరించాలన్నారు. తక్షణమే మెడికల్ బోర్డును ప్రారంభించి, కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలన్నారు. అలవెన్స్ ( పెర్క్స్ ) పై పన్నును కోల్ ఇండియా మాదిరిగా మనకు కంపెనీ చెల్లించాలన్నారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే నియామాళ పత్రాలు ఇవ్వాలని, మారుపేరులతో ఉద్యోగం చేస్తున్న వారి సమస్యను పరిష్కరించి వారికి అవకాశం కల్పించాలని, డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, ఎన్నో రోజుల నుంచి పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలన్నారు. ఈ నెల 8 న సాయంత్రం 4 గంటలకు జీఎం కార్యాలయం ముందు జరిగే మహాధర్నా ను విజయవంతం చేయాలని కార్మిక సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాలోత్ పారిసింగ్, దాట్ల వేంకటేశ్వర్లు, కలవల సిద్ధార్థ్, వి జయరాజ్, రంజిత్ కుమార్, యాకుబ్, చాంద్ షాష, నాయకులు గుగులోత్ కృష్ణ, గుగ్గిల్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ఎస్ రవి, బట్టు రవి, ప్రవీణ్ కుమార్, హేమంత్ కుమార్, రామారావు, ప్రసాద్ రెడ్డి, సోలెం వెంకటేశ్వర్లు, చావా కృష్ణ, గోపిసింగ్, ఆర్ ఎల్, శ్రీనివాసులు, విజయ్ ప్రసాద్ , సిస్టర్ అనిత, సింధు, కందకట్ల శ్వేతా, చంద్ర కళా తదితరులు పాల్గొన్నారు.



## బకాయిలు చెల్లించి..
# కళాశాలలను కాపాడండి

* డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి
* బత్తుల శంకర్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: గత నాలుగు సంవత్సరాల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించి.. కళాశాలల మనుగడను కాపాడాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శంకర్ అన్నారు. చౌటుప్పల్ ఉన్నత విద్యా సంస్థల సమైక్య ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గురువారం వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు వివిధ కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలు గత నాలుగు సంవత్సరాల నుంచి సుమారుగా పదివేల కోట్లు పేరుకుపోయాయని ఆరోపించారు. గత రెండు సంవత్సరాల నుంచి డిగ్రీ కళాశాలలో అనేక సందర్భాల్లో ఉద్యమాలు రాస్తారోకోలు నిర్వహించామని గుర్తు చేశారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం నిరవధిక బంద్ కు పిలుపునిచ్చిన విషయం విదితమేనన్నారు. అందులో భాగంగా ఈ నెల 8వ తేదీన ఎల్బీ స్టేడియం లో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. ఇట్టి బంద్ ను ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు కనీసం ఐదువేల కోట్లు ఇచ్చేదాకా బంద్ విరమించుకునే ప్రసక్తి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర సంఘ సభ్యులతో చర్చలు జరిపి, సకాలంలో ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులకు జరగాల్సిన పరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళటం కష్టమవుతుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజులు విడుదల చేయాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమానికి మండల జూనియర్ కళాశాల యజమాన్యాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల డైరెక్టర్ చిలువేరు దుర్గయ్య, గాయత్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, మాతృ శ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి, శ్రీ చైతన్య పారామెడికల్ డైరెక్టర్ ఢిల్లీ శేఖర్ రెడ్డి, జేబీఎం ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య, ప్రతిభ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ఎటువైపు..?

* బిసి అభ్యర్థి వైపా,అగ్ర కులాల వారి వైపా..?
* ఎందుకు నవీన్ యాదవ్ కు మద్దతు చేయడం లేదు.
* తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఇల్లందు పట్టణ అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ



ప్రజా స్ఫూర్తి , ఇల్లందు :తెలంగాణ రాష్ట్రంలో ఉన ఎన్నికలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఈనెల 11న ఎన్నికలు జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిన విషయమని., ఎన్నికల బరిలో ఉన్న బీసీ కులానికి చెందిన నవీన్ యాదవ్ కు తీన్మార్ మల్లన్న ఎందుకు. మద్దతు ఇవ్వడం లేదని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేను సంఘం ఇల్లందు పట్టణ అధ్యక్షుడు గోచికొంద సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ మేరకు ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిసి కులాల కు చెందిన వారు నగానికి చైనా ఉన్నారని.. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీసీ వారు ఎందుకు గెలిపించడానికి ముందుకు రావడం లేదన్నారు. తీన్మార్ మల్లన్న బీసీ పార్టీ స్థాపించి, మురి ఆయన ఎందుకు నవీన్ యాదవ్ కు సుద్దతు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తీన్మార్ నుల్లన్న కేవలం మాటలేనా, చేతలు లేవా తీన్మార్ మల్లన్న? కానీ అక్టోబర్ 18 న బి ని లకు 42% రిజర్వేషన్ లు అనులు కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున రాష్ట్ర బంద్ నిర్వహించారు. దీనికి అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ, తెరావ టీడీపీ, తను మద్దతు ఇచ్చారు. అంతే కాదు ఆర్. కృష్ణయ్య బీజేపీ రాజ్యసభసభ్యులు కూడా దీనికి ముందు నడిచాడు. ఇప్పుడు జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఒక బీసీ కుల నికి చెందిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇచ్చారు ఆర్ ఎస్ రెడ్డి కులానికి చెందిన అభ్యర్థికి టికెట్ ఇచ్చారని తెలిసారు బీజేదీ కూడా అగ్ర కులానికి కి టికెట్ ఇచ్చారు. ఇల్లందు లో బంద్ కు బి ఆర్ ఎన్ టిడిసి, కాంగ్రెస్, వీకిట నీదిఎం జూ, జూఎ%, పార్టీలు మద్దతు ఇచ్చారు అన్నారు. మరి ఒక బీడీ కులానికి చెందిన నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఈ రాజకీయ పార్టీల లో ఉన్న బీసీ నాయకుల వారు ఎందుకు గెలిపించడానికి ముందుకు రావడం లేదు. ఆర్. కృష్ణయ్య నూటల్ కానీ చేతలలో లేడా. బీసీ కుల నాయకులు ఏపార్టీ టికెట్ ఇచ్చిన వారిని మనం గెలిపించుకోవాలని చెర్చిన బీడీ నాయకులు ఎక్కడికి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు ఏడ పోయినారు. రాజకీయ పార్టీల లో ఉన్న బీసీ నాయకులు నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశం లో సింగు నాగేశ్వర్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్, రాజేందర్ ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్, బొన్కుర్ ట్రెషరర్, కొండూరు సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోడి రాజేందర్ సెక్రటరీ, ప్రతాప్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# చేవెళ్ల దుర్ఘటనకు శ్రద్ధాంజలి

* రోడ్ల పునర్నిర్మాణం కోసం "వికారాబాద్‌లో" నిరసన ర్యాలీ:

వికారాబాద్, (ప్రజాస్ఫూర్తి) : మిర్జాగూడ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సుమారు 21 మంది ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రోడ్ల పునర్నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం సకల జనుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.కళాశాల విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, వైద్యులు, ఉపాధ్యాయ సంఘాల నేతృత్వంలో ఈ ర్యాలీ సినిమాక్స్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగింది.పాల్గొన్న ప్రజలు జిల్లా అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు ప్రతిరోజూ రోడ్ల మీద పోతున్నా ప్రభుత్వాలు మౌనం వీడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల పునర్నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించకపోతే, మరింత పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఒక్క సంవత్సరంలోనే 6,000 మంది మరణిస్తున్నారని, 20,000 యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మా ప్రాంతంలో యాక్సిడెంట్ అయితే, చికిత్స అందించడానికి అవసరమైన వెంటిలేటర్ ఫెసిలిటీ తాండూర్, వికారాబాద్, చేవేళ్ళ, మొయినాబాద్ లో కూడా లేదు అని డా. రాజశేఖర్ రెడ్డి తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్నా కూడా రోడ్ల విషయంలో ప్రభుత్వాన్ని సమ్మెల ద్వారా మేల్కొల్పాల్సి వస్తుండడం ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. విలువైన ప్రాణాలను కాపాడేందుకు బస్సుల సంఖ్య, భద్రత, ఆర్టీఓ అధికారుల పర్యవేక్షణ వంటి అంశాలపై కఠినమైన నిబంధనలు విధించి వ్యవస్థను గాడిలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వంలో జవాబుదారీతనం (అకౌంటబిలిటీ) పెంచడానికి, మిర్జాగూడ దుర్ఘటనకు న్యాయం చేయడానికి రాష్ట్ర రవాణా మంత్రిని వెంటనే తొలగించాలని రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేశారు.దాదాపు 21 మంది ప్రాణాలకు కారణమైన ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ ఇంతవరకు రాజీనామా చేయలేదు, కచ్చితంగా ఈ మంత్రి రాజీనామా చేయాలి. అప్పుడే కనీసం ప్రభుత్వంలో ఒక భయం అనేది ఏర్పడుతుంది అని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సకలజనుల ఆధ్వర్యంలో రేపటి నుంచి రోడ్ల నిర్మాణం పట్ల తీసుకోవలసిన కార్యక్రమాలను ప్రణాళిక చేసి ప్రకటిస్తామని నిర్వాహకులు చెప్పారు. మన్నెగూడ అప్పా జంక్షన్ రోడ్డు నిర్మాణము పూర్తయ్యేంతవరకు, జిల్లాలోని అన్ని రోడ్లు బాగుపడే అంతవరకు ప్రజా ఉద్యమము నిరంతరంగా కొనసాగుతుందని హెచ్చరించారు.రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి, ప్రజల పక్షాన పోరాడాలని, అవసరమైతే ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.







# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే.. ఆందోళన బాట తప్పదు

* టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం

హైదరాబాద్,( ప్రజాస్ఫూర్తి) : జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అన్నారు. గురువారం శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది.యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.













## గ్రామాల్లో ఎవరైనా అనుమానంగా సంచరిస్తే
# పోలీసులకు సమాచారం ఇవ్వాలి

* ఇద్దరు దొంగల అరెస్ట్ - 4.07లక్షల సొత్తు స్వాధీనం
- అరెస్ట్ వివరాలను వెల్లడిచిన సిరిసిల్ల డీఎస్పీ కె.చంద్రశేఖర్ రెడ్డి
- ముస్తాబాద్ ఎస్ఐని అభినందించిన డీఎస్పీ

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గ్రామాల్లో ఎవరైనా అనుమానంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిరిసిల్ల డీఎస్పీ కె.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పలు దొంగతనాలకు పాల్పడ్డ ఇద్దరు దొంగలను ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బదనకల్ గ్రామ శివారులో ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్ పోలీసు సిబ్బందితో పట్టుకున్నారని తెలిపారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో గురువారం అరెస్ట్ వివరాలను వెల్లడిచారు. ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్ తన సిబ్బంది బదనకల్ గ్రామ శివారులో సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పర్వతం శ్రీను, బాల సంత టివిఎస్ ఎక్స్ ఎల్ బండ్లపై అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకొని విచారించగా దొంగలుగా తేలినట్లు తెలిపారు. పాత ఇనుప సామాన్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి కుటుంబ పోషణకు, జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో మరో ఇద్దరు బడె అనిల్, మోతె సాయిలు అనే వ్యక్తులతో కలిసి పలు దొంగతనాలకు పాల్పడ్డారని పోలీసుల విచారణలో ఒప్పుకున్నారని తెలిపారు. మరో ఇద్దరు దొంగలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడ్డ వారి వద్ద నుంచి 2 సెల్‌ఫోన్లు, 7 టిప్పర్ బ్యాటరీలు, ఒక ట్రాక్టర్ బ్యాటరీ, 2 స్టోన్ కట్టర్ సీజల్, 2 బిటి లింక్ చైన్‌లు, 6 కరెంట్ మోటార్లు, మొత్తం 4.07లక్షల విలువజేసే సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని పట్టుకున్న ఎస్ఐ గణేష్, కానిస్టేబుల్ సిహెచ్.రాజశేఖర్, టి.నరేష్, ఎండి.ఖాసీంలను అభినందించారు







## గుంటూరులోని బంగారం దుకాణాల్లో అధికారుల సోదాలు.. నకిలీ హాల్ మార్క్ గుర్తింపు

గుంటూరు: నగరంలోని లాలాపేట ప్రాంతంలోని పలు బంగారం దుకాణాల్లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. హాల్‌మార్క్ లేకుండా నగలు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించిన అధికారులు.. ఆభరణాల నాణ్యతను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా తక్కువ నాణ్యత గల బంగారు నగలను వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు సోదాల్లో గుర్తించారు. నకిలీ హాల్ మార్క్‌లను సైతం దుకాణదారులు వేస్తున్నట్లు అధికారులు నిర్ధరించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా బంగారు ఆభరణాలను విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జాయింట్ డైరెక్టర్ టి.అర్జున్ తెలిపారు.



# వ్యక్తిని హత్య చేసిన నింధితులు రిమాండ్

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : పాతకక్షలే కారణంగా ఓ వ్యక్తిని కత్తితో పోడిచి హత్య చేసిన నింధితుడిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. గురువారం షాపూర్ నగర్ లోని,బాలనగర్ డిసిపి కార్యాలయంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి,ఎస్ఓటి డిసిపి. శోభన్ కుమార్,బాలానగర్ జోన్ ఏసీపీ.పి. నరేష్ రెడ్డి,తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.. జగద్గిరిగుట్ట ప్రాంతం జగద్గిరినగర్ కు చెందిన టి.బాలశౌ రెడ్డి అలియాస్ బాద్ షా(21),. పాత నేరస్థుడు. షరీఫ్ అనే వ్యక్తితో గత కొంతకాలంగా వీరిద్దరికి పాత కక్షలు నడుస్తున్నాయి.ఈ గొడవతో షరీఫ్ సన్నిహితుడైన రంగారెడ్డినగర్,పంచశీల కాలనీకి చెందిన రోషన్ కుమార్ సింగ్(26) పాత నేరస్తుడు.ఇతను జోక్యం చేసుకొని తన స్నేహితుడు షరీఫ్ విషయంలో తలదూర్చితే అంతుచూస్తానని బాలశౌరెడ్డిని పలుమార్లు బెదిరింపులకు గురిచేసాడని పోలీసులు తెలిపారు.ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న బాలశౌరెడ్డి తనకు ప్రమాదం ఉందని తెలిసి ముందస్తుగా రోషన్ ను చంపాలని పన్నాగం వేసాడు.అందుకు అమెజాన్ లో కత్తిని బుక్ చేసిన కొనుగోలు చేసాడు.అనంతరం జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన తన స్నేహితులైన సయ్యద్ మహమూద్ (28)ఆదిల్ (26) ల సహకారంతో రోషన్ ను హత్య చేసేందుకు బుధవారం పక్క స్కెచ్ వేశాడు.జగద్గిరిగుట్ట బస్ స్టాప్ కు మాట్లాడుకుందామని రా పిలిపించాడు. అక్కడికి చేరుకున్న రోషన్ తో బాలశౌ రెడ్డికి మాటమాట పెరగడంతో మహమూద్ రోషన్ ను వెనుక నుండి పట్టుకోగా బాలశౌరెడ్డి తాను తెచ్చుకున్న కత్తితో ఛాతి,పొత్తి కడుపు,వీపు పలుచోట్ల విచక్షణ రహితంగా పొడిచాడు.అందరూ చూస్తుండగానే ఈ దారుణ ఘటన చోటు చేసుకోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు..తీవ్ర రక్తస్రావంతో వారిద్దరి నుండి రోషన్ వారి నుండి కాలర్ వదిలించుకొని



పరుగులు తీశాడు.సమీపంలోనే నిందితుడు బాలశౌరెడ్డి మరో స్నేహితుడు ఆదిల్ బుల్లెట్ వాహనం పై ముగ్గురు కలిసి అక్కడికి నుండి పరారయ్యారు.దీంతో తీవ్ర గాయాల పాలైన రోషన్ ను స్థానికులు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు.స్థానికంగా ఉన్న మెడిటెక్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గాంధీ తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి రోషన్ మృతి చెందాడు.ఈ సంఘటనతో రంగంలోకి దిగిన ఎస్ఓటి విభాగం డిసిపి.శోభన్ కుమార్ పర్యవేక్షణలో బాలనగర్ ఏసిపి.పి.నరేష్ రెడ్డి జగద్గిరిగుట్ట సిఐ.బి.వెంకటేశం,ఎస్ఓటి సిఐ.శివకుమార్ పలు బృందాలుగా ఏర్పడి నిందితులు ముగ్గురిని రాత్రి వరకు పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు.పాతకక్షలే ఈ హత్యకు దారి తీసాయని డీసీపీ.కోటిరెడ్డి వెల్లడించారు. గంటల వ్యవధిలోనే ఈ హత్య కేసుకు సంబంధించిన నిందితులను గంటల వ్యవధి లోనే పట్టుకోవడంలో తమ పోలీసు అధికారులు,సిబ్బంది ప్రదర్శించిన తీరును డీసీపీ అభినందించారు.ఈ కార్యక్రమంలోజగద్గిరిగుట్ట, ఎస్ఓటి ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై
# BRS నేతల ఫిర్యాదు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై భారత రాష్ట్ర సమితి మైనార్టీ నేతలు ఎన్నికల ప్రధానాధికారికి (సీఈవో) ఫిర్యాదు చేశారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే షకీల్‌తో మైనార్టీ నేతలు సీఈవో కార్యాలయానికి వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలపై బెదిరింపు ధోరణితో ప్రసంగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఆయన మాట్లాడారని ఆక్షేపించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# జూబ్లీహిల్స్‌లో గ్రామస్థాయి అభివృద్ధి కూడా లేదు

**: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్:గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో 6



గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్
# సమావేశానికి అనుమతి రద్దు



హైదరాబాద్: బోరబండలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం నిర్వహించ బోయే సమావేశానికి పోలీసులు అనుమతి రద్దు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై భాజపా శ్రేణులు మండిపడుతున్నాయి. తొలుత అనుమతిచ్చి రద్దు చేయడం ఏంటని భాజపా ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మారావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం బోరబండలో సమావేశం నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

## మహిళా డీఎస్పీలు
# మరో తరానికి ఆదర్శం కావాలి

హైదరాబాద్: పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవాలని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపికైన డీఎస్పీలకు హైదరాబాద్ పోలీస్ అకాడమీలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ హాజరయ్యారు. మొత్తం 112 మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని, ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద బ్యాచ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ కూడా పాల్గొన్నారు.



# చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణ మ్యాప్‌ను సమర్పించండి

**: హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్: పాతబస్తీలో మెట్రో నిర్మాణ విషయంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో నిర్మాణాల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని, పురావస్తు అనుమతి కూడా తీసుకోలేదని ఏపీడబ్ల్యూఎఫ్ పిటిషన్ దాఖలు చేసింది. చారిత్రక కట్టడాల సమీపంలో ఎలాంటి పనులు చేపట్టొద్దని నిబంధనలున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ప్రభుత్వం తరపున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపించారు.



పాతబస్తీ అభివృద్ధికి మెట్రో ఎంతో కీలకమని కోర్టుకు వివరించారు. మెట్రో రెండో దశ డిజైన్, నిర్మాణ పనుల గురించి ప్రధాన న్యాయమూర్తి ఏఏజీని ప్రశ్నించారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ మెట్రో పనులు చేపట్టినట్లు ఏఏజీ వివరించారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని కోరింది. నిర్దేశిత చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

## ఒకే రోజు స్వచ్ఛంద సంస్థలకు లక్ష కిలోల బియ్యం..
# 'లాయిడ్స్'కు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు




హైదరాబాద్: లాయిడ్స్ ఆఫ్ షోర్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హైదరాబాద్‌లోని రాయదుర్గంలో రైస్ బకెట్ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించింది. ఒకే రోజు స్వచ్ఛంద సంస్థలకు లక్ష కిలోల బియ్యం పంపిణీ చేసింది. నగరంలోని 55 స్వచ్ఛంద సంస్థలకు వీటిని అందజేసి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. కార్యక్రమంలో లాయిడ్స్ సీఈవో శిరీష, హెచ్‌ఆర్ డైరెక్టర్ విపుల్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాయిడ్స్ సీఈవో శిరీష మాట్లాడుతూ.. పేదలకు చేయూతనందిస్తున్న 55 స్వచ్ఛంద సంస్థలకు బియ్యం అందజేసినట్లు తెలిపారు. రైస్ బకెట్ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించి బియ్యం సేకరణ చేపట్టామన్నారు. ఉద్యోగులు దాతృత్వం చాటి 50 వేల కిలోల బియ్యం సమకూర్చినట్లు చెప్పారు. సీఎస్ఆర్ కార్యక్రమం కింద మరో 50 వేల కిలోలు సంస్థ అందించిందని తెలిపారు. పేదల కడుపు నింపడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో తెలంగాణ మానవ హక్కుల కమిషన్ బృందం పరిశీలన



మానవ హక్కుల పరిరక్షణ చట్టం, 1993 లోని సెక్షన్ 12 (c) ప్రకారం తన విధుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ బృందం ఇవాళ (గురువారం) మధ్యాహ్నం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిని సందర్శించింది. ఈ సందర్శనలో కమిషన్ ఛైర్పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్, కమిషన్ సభ్యులు శివాది ప్రవీణ, డా. బి. కిషోర్ పాల్గొన్నారు. కమిషన్ అధికారులలో కార్యదర్శి, సీఈఓ ఏ.ఎన్. కాంతి వెస్లీ, డిప్యూటీ రిజిస్ట్రార్ కం PS to ఛైర్పర్సన్ బీవీఏ. విజయ్, ప్రజాసంబంధాధికారి, పరిపాలనా అధికారి పి. శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాములు తదితరులు కూడా ఈ సందర్శనలో భాగమయ్యారు. ఆసుపత్రికి విచ్చేసిన కమిషన్ బృందాన్ని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వాణి, ఇతర వైద్యులు, చిలకలగూడ ఎస్‌హెచ్‌ఓ, ఏసీపీలు స్వాగతించారు. కమిషన్ బృందం మొదట ఎమర్జెన్సీ వార్డును పరిశీలించి, విధుల్లో ఉన్న వైద్యులతో చర్చలు జరిపింది. అనంతరం జెరియాట్రిక్ (వయోవృద్ధుల) విభాగం, పేడియాట్రిక్ (పిల్లల) విభాగం, ముఖ్యంగా పేడియాట్రిక్ సర్జరీ విభాగం, ఇతర విభాగాలను సందర్శించి, సంబంధిత రికార్డులను పరిశీలించింది. తర్వాత ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఆసుపత్రి సందర్శన ఉద్దేశ్యాన్ని వివరించారు. పరిశీలించిన విభాగాలపై వివరాలు తెలియజేసి, పేడియాట్రిక్ సర్జరీ విభాగంలో జరుగుతున్న విశిష్టమైన సేవలను అభినందించారు.

# సింగరేణిలో సమ్మె సైరన్

సింగరేణిలో మరో సమ్మె సైరన్ మోగనుంది. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కమిటీల పేరుతో కాలయాపన చేయవద్దని కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్లలో ఏఐటీయూసీ మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆరు నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో అనారోగ్యం కారణంగా ఉద్యోగం చేయలేక కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. మారుపేర్లపై ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరించి వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. అలవెన్సులపై విధిస్తున్న ఇన్‌కమ్ ట్యాక్స్‌ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలని, డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసారు. అలాగే గుర్తింపు సంఘంతో చర్చలు జరపకుండా జారీ




చేసిన 150 మస్టర్ల సర్కులర్‌ను రద్దు చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్ష నిర్వహించాలని అన్నారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, వీకే కోల్ మైన్‌ను పర్మినెంట్ ఉద్యోగులతోనే నడపాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లకు యాజమాన్యం త్వరగా స్పందించి పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కార్మికులు ఆందోళనలకు, నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# నాన్న ప్రధానిగా వస్తే.. ఆమె నిలదీసింది: గుర్తుచేసుకున్న ప్రియాంక గాంధీ

కాంగ్రెస్ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ నరేంద్రమోదీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తన తండ్రి రాజీవ్ గాంధీ అందరికీ అందుబాటులో ఉండేవారని, ప్రధాని స్థానంలో ఉన్న ఆయన్ను ప్రజలు నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేదని అన్నారు. అందుకు తన చిన్ననాటి సంఘటనను గుర్తుచేసుకున్నారు. బిహార్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ.. "అప్పుడు నాకు 10-12 ఏళ్లు ఉంటాయి. అమేఠీలో ఒక మహిళ నా తండ్రి ని నిలదీసింది. 'ప్రధానిమంత్రి అయిన తర్వాత మీరు మాకు కుళాయి ఏర్పాటు చేస్తానని చెప్పారు. మీరు ఇంకా దానిని ఏర్పాటు చేయలేదు. మేం మీకు మళ్లీ ఓటేయబోం' అని స్పష్టంచేసింది. ఒక దేశ ప్రధానితో ఒక గ్రామంలో ఉన్న మహిళ అలా మాట్లాడింది. అలా మాట్లాడుతున్నందుకు ఆమె ఏమాత్రం భయపడలేదు. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరు భయపడాల్సిన పరిస్థితి. మీరు మీ హక్కుల గురించి ప్రశ్నిస్తే పోలీసులు మిమ్మల్ని కొడతారు. అధికారులు మీ నోరు మూయిస్తారు. కానీ ఆ రోజుల్లో అలా లేదు. మన దేశ రాజకీయాలకు మహాత్మా గాంధీ పునాది వేశారు. అందులో ప్రజలే సుప్రీం" అని పేర్కొన్నారు. ఇప్పుడు బిహార్ ఎన్నికలు ఎలాంటి అవకతవకలు లేకుండా జరిగితే ఎన్డీయే అధికారాన్ని కోల్పోతుందన్నారు. తన సోదరుడు రాహుల్ గాంధీ చేస్తోన్న ఓటు చోరీ ఆరోపణలను ఆమె పునరుద్ఘాటించారు. బిహార్‌లో 65 లక్షల ఓట్లను తొలగించారని, హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లను అదనంగా జోడించారని విమర్శించారు.

## దేశ రక్షణలో సరికొత్త అధ్యాయం..
# ఐఎన్ఎస్ ఇక్షక్ జలప్రవేశం



కొచ్చి: దేశ రక్షణలో సరికొత్త అధ్యాయం మొదలైంది. కొచ్చిలోని సదరన్ నేవల్ కమాండ్‌లో ఐఎన్ఎస్ ఇక్షక్ జల ప్రవేశం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఐఎన్ఎస్ ఇక్షక్ ద్వారా సముద్ర సర్వే వ్యవస్థలో కీలక ముందడుగు పడింది. ఈ నౌకను గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ సంస్థ.. 80 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించింది. ఇక్షక్ జల ప్రవేశ కార్యక్రమానికి నౌకాదళ అధిపతి దినేశ్ కె త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# నా కాన్వాయ్‌పై చెప్పులు, ఆవు పేడ విసిరారు!

**- బిహార్ డిప్యూటీ సీఎం**

బిహార్‌లో తొలి దశ పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో లఖిసరాయ్ నియోజకవర్గంలో తన కాన్వాయ్‌పై ఆర్జేడీ మద్దతుదారులు దాడి చేశారని బిహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా ఆరోపించారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆటవిక రాజ్యం తప్పదనడానికి ఈ ఘటనే నిదర్శనమన్నారు. "నా కాన్వాయ్‌పై చెప్పులు, ఆవు పేడ విసిరారు. రాళ్లతోనూ దాడు చేశారు. ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారు. దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోలేదు" అని ఉప ముఖ్యమంత్రి సిన్హా ఆరోపించారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. ఈ విషయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ ఉదయం అదే నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న విజయ్ సిన్హా.. ప్రతి ఒక్కరు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తాజా పరిణామంపై ఎన్నికల సంఘం స్పందించింది. ఈ ఘటనపై వెంటనే



చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాష్ట్ర డీజీపీని ఆదేశించినట్లు ఈసీ అధికారులు వెల్లడించారు. మరోవైపు రాష్ట్రంలో 243 అసెంబ్లీ స్థానాలుండగా తొలిదశలో గురువారం 121 స్థానాల్లో పోలింగ్ జరుగుతోంది. రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుంది. 14వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## భారత ట్రావెల్ ఇన్‌ఫ్లూయెన్సర్..
# అమెరికాలో మృతి..!

భారత్‌కు చెందిన ప్రముఖ ట్రావెల్ ఇన్‌ఫ్లూయెన్సర్, ఫొటోగ్రాఫర్ అనునయ్ సూద్ (32) మృతి చెందారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబసభ్యులు ఇన్‌స్టా పోస్ట్‌లో గురువారం వెల్లడించారు. దీంతో ఆయన అభిమానులు, ఫాలోవర్లు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. అనునయ్ మృతికి గల కారణాలు తెలియరాలేదు. అయితే, చివరిసారిగా ఆయన లాస్ వేగాస్ నుంచి సోషల్ మీడియా పోస్ట్ చేశారు. దీంతో అమెరికాలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది. నోయిడాకు చెందిన అనునయ్ సూద్ దుబాయ్ కేంద్రంగా ట్రావెల్ ఫొటోగ్రాఫర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇప్పటివరకు 46 దేశాల్లో పర్యటించినట్లు తన ఇన్‌స్టా బయోలో పేర్కొన్నారు. ఆయన ఇన్‌స్టా ఖాతాకు 14 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్‌లో 3.80 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.



సినిమాటిక్ తరహాలో రీల్స్, కొత్త కొత్త ప్రదేశాల్లో పర్యటనలకు సంబంధించిన వీడియోలతో మంచి గుర్తింపు సాధించారు. 2022, 2023, 2024లో వరుసగా మూడుసార్లు ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

# రాత్రిపూట ఆమె బయటకు ఎందుకు వెళ్లింది ?
## :ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు

తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో కళాశాల విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన తీవ్ర కలకలం సృష్టిస్తోంది. దీనిపై ఎమ్మెల్యే ఈఆర్ ఈశ్వరన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. రాత్రిపూట ఆమె బయటకు ఎందుకు వెళ్లిందని ప్రశ్నించారు. అర్ధరాత్రి పురుషుడితో కలిసి బయటకు వెళ్లడాన్ని సామాజిక పతనంగా ఈశ్వరన్ అభివర్ణించారు. ఈ ఘటనలు నివారించడంలో సమాజం, తల్లిదండ్రుల పెంపకం కీలకపాత్ర పోషిస్తాయన్నారు. డీఎంకే మిత్ర పక్షానికి చెందిన ఎమ్మెల్యే తీరును భాజపా తీవ్రంగా ఖండించింది. ఎమ్మెల్యే వ్యాఖ్యలు అతని దిగజారుడుతనానికి నిదర్శనమంటూ భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై విమర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడిన దృశ్యాలను షేర్ చేశారు.



అధికార పార్టీ డీఎంకే తన మిత్రపక్షాలను ఉపయోగించుకొని బాధితురాలిపై విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. ఈశ్వరన్ కొంగునాడు మక్కల్ దేశియా కట్చి పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. కోయంబత్తూరులోని ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఆదివారం రాత్రి బాధితురాలు తన స్నేహితుడితో కలిసి కారులో కూర్చొని మాట్లాడుతోంది. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు.. విద్యార్థిని, ఆమె స్నేహితుడితో వాగ్వాదానికి దిగారు. కోపోద్రిక్తులైన ఆ ముగ్గురు తమ వద్ద ఉన్న కొడవలితో అతడిపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతను స్పృహ కోల్పోగానే.. వారు విద్యార్థినిని బలవంతంగా తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం అక్కడినుంచి పరారయ్యారు. వారికోసం ముమ్మర గాలింపు చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తమిళనాడులో రాజకీయ దుమారం రేపుతోంది. ఎంకే స్టాలిన్ పాలనలో శాంతిభద్రతలు కరవయ్యాయని విపక్షాలు విమర్శలు గుప్పించాయి.

## లాటరీలో రూ.240కోట్లు.. అయినా జాబ్ వదలను..
# నా ప్లాన్ ఇదే - అనిల్ బొల్లా



యూఏఈలో ఇటీవల నిర్వహించిన ఓ లాటరీలో రూ.240 కోట్లు (100 మిలియన్ల దిర్హామ్‌లు) గెలుచుకొన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనిల్ బొల్లా చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా స్థానిక మీడియాతో తొలిసారి మాట్లాడిన అతడు భవిష్యత్తు ప్రణాళికలకు సంబంధించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రూ.కోట్లు గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతానికి ఉద్యోగం మాత్రం వీడనని, మరో పదేళ్ల పాటు యూఏఈలోనే ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలిపారు. "అక్టోబర్ 18నాటి డ్రా కోసం రెండు నెలల కింద 12 టికెట్లు కొనుగోలు చేశా. అందులో ఒకటి నా జీవితాన్నే మార్చేసింది. రూ. 100 మిలియన్ల దిర్హామ్‌లు జాక్‌పాట్ గెలుచుకున్నానని నా మిత్రుడు చెప్పాడు. అది విని తొలుత షాక్‌కు గురయ్యా. లాటరీ సంస్థ నుంచీ ఫోన్ రావడంతో ఆశ్చర్యం వేసింది. నిజంగా నమ్మలేదు. తర్వాత కుదుటపడ్డా. చేతిలో ఇంత డబ్బు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి ఉద్యోగం కొనసాగిస్తా. యాస్ లేదా సాదియాత్ ద్వీపంలో తొలుత ఓ ఇంటిని కొనుగోలు చేస్తా. మరో పదేళ్లపాటు యూఏఈలో ఉండాలని అనుకుంటున్నా. పెట్టుబడులు పెట్టేందుకు, భవిష్యత్తు కోసం జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవడానికి ఈ విజయం అవకాశం కలిగించింది. నిపుణుల సలహాతో స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నా. స్నేహితుడితో కలిసి ఓ ఐటీ కన్సల్టెన్సీ ప్రారంభిస్తా. అదృష్టంతో వచ్చిన ఈ డబ్బులో కొంత మొత్తాన్ని దాతృత్వానికి ఖర్చు పెడతా. నా తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలనేది నా కోరిక. వారిని ఇక్కడికే తీసుకొస్తా. యూఏఈ చాలా సురక్షితమైన దేశం. ఇక్కడ నా జీవితాన్ని నిర్మించుకోవడం సంతోషంగా ఉంది" అని స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనిల్ బొల్లా పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన అనిల్ బొల్లా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఏడాదిన్నర క్రితం యూఏఈ వెళ్లారు. కొంతకాలంగా పలు లాటరీల్లో పాల్గొంటున్నారు. ఇటీవల కొనుగోలు చేసిన 12 టికెట్లలో తల్లి పుట్టినరోజుతో కూడిన ఓ నంబర్‌కు జాక్‌పాట్ తగిలి రాత్రికి రాత్రే అతడు కోటీశ్వరుడైపోయారు.

# కంచి ఆలయంలో కలకలం..
## బంగారు, వెండి బల్లుల తాపడాలు మార్చినట్లు ఫిర్యాదు

కాంచీపురం: తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బల్లుల విగ్రహాలకు ఉన్న తాపడాలను మార్చినట్లు ఆరోపణలు రావడం చర్చనీయాంశమైంది. కంచి ఆలయంలోని బంగారు, వెండి బల్లుల విగ్రహాల తాపడాలను మార్చినట్లు ఫిర్యాదు రావడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాంచీపరంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ప్రస్తుతం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆలయంలోని పురాతన బంగారు, వెండి బల్లుల తాపడాలను మార్చేసి వాటి స్థానంలో కొత్త తాపడాలను ఏర్పాటుచేశారని శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహ ఫిర్యాదు చేశారు. దీంతో విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ విభాగం పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. ఈనేపథ్యంలో బుధవారం ఆలయ ఈవో రాజ్యలక్ష్మిని పోలీసులు 8 గంటల పాటు విచారించారు. ఆలయంలోని ఇతర సిబ్బందిని కూడా ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైనప్పుడు విచారణకు రావాలని ఆలయ ఈవో, సిబ్బందిని ఆదేశించినట్లు తెలిసింది. 108 దివ్య క్షేత్రాల్లో ఒకటైన కాంచీపురంలోని ఈ ప్రసిద్ధ వరదరాజస్వామి ఆలయంలో బంగారు, వెండి బల్లులు విశిష్టమైనవి. నిత్యం ఈ ఆలయాన్ని దేశం నలుమూలల



నుంచి వచ్చే భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడి బంగారు, వెండి బల్లులను తాకితే దోషనివారణ జరుగుతుందని నమ్మకం. దీనికి సంబంధించి ఓ కథ ప్రచారంలో ఉంది. గౌతమ మహర్షి వద్ద ఇద్దరు శిష్యులు ఉండేవారు. వాళ్లో రోజు నీళ్ల కోసం నదీ తీరానికి వెళ్లారు. తీసుకెళ్లిన కుండలో బల్లి పడిన సంగతి వారు గుర్తించలేదు. కానీ, గౌతమ మహర్షి గమనించారు. ఆ నిర్లక్ష్యాన్ని సహించలేక వాళ్లని బల్లులుగా మారిపొమ్మని శపించారు. శిష్యులు శాపవిముక్తి కోసం ప్రార్థించగా.. కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో వారికి విముక్తి లభిస్తుందని శాపవిమోచనం చెప్పారు. దాంతో వాళ్లు బల్లుల రూపంలో పెరుమాళ్ ఆలయంలోనే ఉంటూ స్వామివారిని ప్రార్థించసాగారు. కొన్నాళ్లకు వారికి శాపవిమోచనం కలిగింది. ఆ సమయంలో సూర్యచంద్రులు సాక్ష్యంగా ఉన్నారు. శాపవిమోచనం కలిగిన శిష్యులు ఇప్పటికీ బంగారు, వెండి బల్లుల రూపంలో భక్తులకు దోష నివారణ కలిగిస్తున్నారు. బల్లుల పక్కన సూర్యచంద్రుల చిత్రాలుంటాయి. బంగారం సూర్యుడికి, వెండి చంద్రుడికి ప్రతీకలు. సరస్వతీదేవీ నుంచి శాప విముక్తి పొందిన ఇంద్రుడు పెరుమాళ్ ఆలయంలో బల్లి బొమ్మలను ప్రతిష్టించినట్టు మరో కథనం ఉంది. కంచి ఆలయంలోని ఈ బల్లి బొమ్మలను తాకినట్లయితే శరీరం మీద బల్లి పడటం వల్ల కలిగే దోషాలు తొలగుతాయని, అలాగే తెలిసో తెలియకో చేసిన పాపాలు నశిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. కంచిలో అనేక ఆలయాలు ఉన్నప్పటికీ వరదరాజ పెరుమాళ్ ఆలయం మరింత విశిష్టమైంది. ఇది పెరుమాళ్ ఆలయంగా కంటే బంగారు బల్లి ఆలయంగా ఎక్కువ ప్రసిద్ధి.

# వలసలపై ట్రంప్ ఉక్కుపాదం.. 80వేల వీసాల రద్దు!

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ వలసేతర వీసాలపైనా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో జనవరి నుంచి 80 వేలకుపైగా వలసేతర వీసా (visa)లను ట్రంప్ యంత్రాంగం రద్దు చేసినట్లు తెలిసింది. హింస, చోరీ కేసుల నుంచి మద్యం సేవించి వాహనం నడపడం వంటి ఉల్లంఘనలకు పాల్పడినవారే ఇందులో అధికంగా ఉన్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి అమెరికా వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించగా.. వైట్‌హౌస్ దీన్ని ధ్రువీకరించింది.

**వీసాల రద్దు రెట్టింపు!**

ఈ ఏడాది జనవరిలో ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన అనంతరం అక్రమ వలసదారులను వెనక్కి పంపించే కార్యక్రమం చేపట్టారు. దీంతోపాటు సోషల్ మీడియా వెట్టింగ్ (వీసా జారీ చేయడానికి ముందు అభ్యర్థి సోషల్ మీడియా ఖాతాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించడం)తో పాటు స్క్రీనింగ్‌ను విస్తృతం చేశారు. స్థానిక చట్టాలను ఉల్లంఘించే వారి వీసాల రద్దును ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే వీసాల రద్దు గతంతో పోలిస్తే రెట్టింపు అయినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ జనవరి నుంచి చూస్తే.. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారికి సంబంధించి 16వేల వీసాలను రద్దు చేసినట్లు తెలిసింది. దాడుల్లో ప్రమేయమున్న 12 వేల మంది, చోరీ కేసుల్లో ఉన్న 8 వేల మంది ఈ జాబితాలో ఉన్నట్లు సమాచారం.




ఈ ఏడాది రద్దైన వీసాల్లో ఈ మూడు విభాగాల నుంచే దాదాపు సగం ఉన్నట్లు అంచనా. మొత్తంగా జనవరి నుంచి 80 వేలకుపైగా వీసాలను రద్దు చేశారని, అందులో 8వేల విద్యార్థి వీసాలు ఉన్నట్లు వాషింగ్టన్ ఎగ్జామినర్ తాజా కథనం పేర్కొంది. ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తూ వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

**విద్యార్థి వీసాలనూ..**

గడువు ముగిసినా అక్రమంగా దేశంలో ఉండటం, స్థానిక చట్టాలను ఉల్లంఘించిన 6 వేలకుపైగా విద్యార్థుల వీసాలను రద్దు చేసినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఆగస్టులో వెల్లడించారు. వీరిలో కొందరు ఉగ్రవాదానికి మద్దతు తెలిపిన వారు ఉన్నారని చెప్పారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరుగురి వీసాలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తమ విదేశాంగ విధానానికి విరుద్ధంగా.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, విద్యార్థుల వీసాలను రద్దు చేస్తున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో గతంలో ఓ సందర్భంలో ప్రకటించారు. ఈ సంఖ్య వందలు, వేలల్లో ఉండవచ్చన్నారు. అందుకు తగినట్లుగానే వేలాది సంఖ్యలో వీసాలు రద్దుచేసినట్లు తెలుస్తోంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత నష్టాల బాటపట్టాయి. ముఖ్యంగా మెటల్, పవర్, రియాల్టీ, మీడియా రంగాల్లో అమ్మకాల కారణంగా సూచీలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 140 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 87 పాయింట్ల మేర క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ట్రేడవుతోంది.

ఈ ఉదయం సూచీ 83,516.69 పాయింట్ల (క్రితం ముగింపు 83,459.15) వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,237.65 - 83,846.35 మధ్య కదలాడిన సూచీ.. చివరకు 148.14 పాయింట్లు నష్టపోయి 83,311.01 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 87.95 పాయింట్లు నష్టపోయి 25,509.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.61గా ఉంది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎటెర్నల్, బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, రిలయన్స్, మహీంద్రా మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, మారుతీ షేర్లు లాభపడ్డాయి.

## నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై బ్యాంక్ యూనియన్ల ఫైర్



**న్యూఢిల్లీ:** ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ అంశంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను బ్యాంకు యూనియన్లు తీవ్రంగా ఖండించాయి. దేశానికి ప్రభుత్వరంగ బ్యాంకులు ఎంతోసేవ చేస్తున్నాయని, అలాంటి బ్యాంకులను ప్రైవేటీకరించాలన్న ఉద్దేశాలు మానుకోవాలని హితవుపలికాయి. మూలధన సాయం అందించి బ్యాంకులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 9 ట్రేడ్ యూనియన్లతో కూడిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది.

ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద 90 శాతం ఖాతాలు ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనే తెరుచుకున్నాయని యూఎఫ్‌బీయూ గుర్తు చేసింది. ప్రాధాన్యతా రంగాలకు, ప్రభుత్వ పథకాలు ఈ బ్యాంకుల ద్వారానే అందుతున్నాయని తెలిపింది. గ్రామీణ స్థాయిలో బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత ప్రభుత్వరంగ బ్యాంకులతోనే సాధ్యమైందని పేర్కొంది. దేశ బ్యాంకింగ్ వ్యవస్థ ఇంతటి పటిష్ఠంగా ఉండడానికీ పీఎస్‌బీలే కారణమంది. అలాంటి పీఎస్‌బీలను ప్రైవేటీకరిస్తే జాతి ప్రయోజనాలకు విఘాతం కలుతుందని పేర్కొంది. ఉద్యోగ భద్రతతో పాటు, ప్రజల సొమ్ముకూ భద్రత ఉండబోదని తెలిపింది. ప్రైవేటీకరణ వల్ల కార్పొరేట్లకే తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండబోదనని తెలిపింది. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించబోమని ప్రభుత్వం నుంచి హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. మూలధనం, టెక్నాలజీ ఆధునికీకరణ, పారదర్శక పాలన ద్వారా బ్యాంకులను బలోపేతం చేయాలని కోరింది. డిపాజిటర్లు, ఉద్యోగులు, సాధారణ పౌరులపై ప్రభావం చూపే ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోవడానికైనా ముందు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడంతో పాటు పార్లమెంట్ వేదికగానూ చర్చ జరగాలని యూఎఫ్‌బీయూ సూచించింది. జాతీయాకరణకంటే ముందు బ్యాంకులు పారిశ్రామిక వేత్తలు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు మాత్రమే సేవలందించిన విషయాన్ని యూఎఫ్‌బీయూ గుర్తుచేసింది. ప్రైవేటీకరణ తర్వాతే రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు, గ్రామీణ ప్రాంత రైతులకు రుణాలు లభిస్తున్నాయంది. ప్రభుత్వరంగ బ్యాంకులు లక్షలాది గ్రామాలకు విస్తరించగా.. ప్రైవేటు బ్యాంకులు గ్రామీణ స్థాయిలో నామమాత్రంగానే సేవలందిస్తున్నాయని గుర్తుచేసింది. ఆర్థికమాంద్యం, కొవిడ్ వంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వరంగ బ్యాంకులు దేశానికి వెన్నుదన్నుగా నిలిచాయని పేర్కొంది.

### నిర్మలా సీతారామన్ ఏమన్నారు?

ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించడం వల్ల ఆర్థిక సంఘటితానికి, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందన్న ఆందోళనలు సరికాదని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పేర్కొన్నారు. 1969లో జరిగిన బ్యాంకుల జాతీయాకరణ వల్ల అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. "బ్యాంకుల జాతీయాకరణ వల్ల ప్రాధాన్యతా రంగాలకు, ప్రభుత్వ పథకాలకు సహాయం చేయగలిగాం. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రొఫెషనల్‌గా ఉండలేకపోయాయి. జాతీయాకరణ జరిగిన 50 ఏళ్ల తర్వాత కూడా అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాయి. ప్రైవేటీకరణ వల్ల బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరి దగ్గరకూ తీసుకెళ్లలేమన్నది తప్పు" అని బ్యాంక్ యూనివర్సిటీ ఆఫ్ దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

## అనిల్ అంబానీకి ఈడీ పిలుపు..

### 14న మరోసారి విచారణ..!






**ముంబై:** ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం రిలయన్స్ ఏడీఏ గ్రూప్ చీఫ్ అనిల్ అంబానీకి సమన్లు జారీ చేసింది. బ్యాంకు మోసం, మనీలాండరింగ్ కేసులో వచ్చేవారం విచారణకు రావాలని సమన్లు జారీ చేసినట్లుగా వార్తా సంస్థ పీఐటీ పేర్కొంది. అనిల్ అంబానీని ఆగస్టులో కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రశ్నించిన విషయం తెలిసిందే. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరిగిన రుణ మోసంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో నవంబర్ 14న విచారణకు హాజరు కావాలని అనిల్ అంబానీని కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

అంబానీ గ్రూప్ కంపెనీలపై దర్యాప్తులో భాగంగా ఈ ఏజెన్సీ ఇటీవల రూ.7,500 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. పలు సెక్షన్ల కింద సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారణ జరుపుతున్నది. అనిల్ అంబానీ గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన ఆస్తుల్లో ఎక్కువ భాగం రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందినవని తెలిపాయి. ఈ కంపెనీ ప్రస్తుతం రిజల్యూషన్ ప్రొఫెషనల్ , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని రుణదాతల కమిటీ నియంత్రణలో ఉందని గ్రూప్ పేర్కొంది.

# అక్షర్, సుందర్ ధాటికి కుప్పకూలిన ఆస్ట్రేలియా..

### పొట్టి సిరీస్ ఆధిక్యంలో టీమిండియా..!




**సిడ్నీ:** ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ కోల్పోయిన భారత జట్టు పొట్టి సిరీస్‌లో ముందంజ వేసింది. కీలకమైన నాలుగో టీ20లో సమిష్టి ప్రదర్శనతో ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. శుభ్‌మన్ గిల్ (46) సాధికారిక ఇన్నింగ్స్‌కు అక్షర్ పటేల్(21 నాటౌట్ 2-20) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా ఆసీస్‌ను 48 పరుగుల తేడాతో మట్టికరిపించింది. లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచి తడబడిన కంగారూ టీమ్.. సుందర్ (3-3) విజృంభణతో 119కే ఆలౌటయ్యింది. భారీ విజయాన్ని అందుకున్న టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

పేస్, బౌన్సీ పిచ్‌లతో ప్రత్యర్థులను బోల్తా కొట్టించే ఆస్ట్రేలియాను స్పిన్ అస్త్రంతో దెబ్బకొట్టింది భారత జట్టు. సిరీస్‌లో కీలకమైన నాలుగో టీ20లో భారీ స్కోర్‌తో కంగారూలకు పరీక్ష పెట్టిన టీమిండియా.. ఆ తర్వాత బంతితో చెలరేగింది. టాపార్డర్ శుభారంభం ఇచ్చినా.. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అక్షర్ పటేల్(2-20), వాషింగ్టన్ సుందర్(3-3)లు తిప్పేయగా ఆతిథ్య జట్టు బ్యాటర్లు వరుసగా డగౌట్ చేరారు. పవర్ హిట్టర్ స్టోయినిస్(17)ను సుందర్ ఎల్బీగా వెనక్కి పంపగా ఆసీస్ ఓటమి ఖాయమైంది.

భారత్ నిర్దేశించిన 168 పరుగుల భారీ ఛేదనలో ఆస్ట్రేలియాకు ఆదిలోనే అక్షర్ పటేల్ షాకిచ్చాడు. దంచికొడుతున్న డేంజరస్ ఓపెనర్ మాథ్యూ షార్ట్(25)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దాంతో.. పరుగలు వద్ద ఆతిథ్య జట్టు తొలి వికెట్ కోల్పోయింది. మొదట అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో రివ్యూ తీసకొని టీమిండియా అతడి వికెట్



సాధించింది. ఆతర్వాత వచ్చిన జోష్ ఇంగ్లిస్(10) బుమ్రా ఓవర్లో రెండు బౌండరీలు బాదాడు. దాంతో.. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి ఆసీస్ 48 పరుగులు చేసింది. ఆ తర్వాతి ఓవర్లోనే ఇంగ్లిస్ అక్షర్ పటేల్ ఓవర్లో బౌల్డ్ కాగా.. దూకుడుగా ఆడుతున్న కంగారూ కెప్టెన్ మిచెల్ మార్ష్(30)ను దూబె ఔట్ చేసి పెద్ద బ్రేకిచ్చాడు. అతడి ఓవర్లో పెద్ద షాట్ ఆడిన మార్ష్ బౌండరీ వద్ద అర్ష్‌దీప్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు.

70కే మూడు వికెట్లు పడిన వేళ టిమ్ డేవిడ్(14), ఫిలిప్పే(10)లు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, వీరిద్దరూ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. డేంజర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్(2)ను వరుణ్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పాడు. సుందర్ ఒకే ఓవర్లో స్టోయినిస్(17)ను ఎల్బీగా.. బార్ట్‌లెట్‌ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. బుమ్రా ఒక వికెట్ తీయగా.. సుందర్ ఓవర్లో జంపా గిల్ చేతికి చిక్కగా కంగరూ టీమ్ 119కే ఆలౌటయ్యింది. 48 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్ సిరీస్‌లో 2-1తో ముందంజ వేసింది.

### గిల్, అక్షర్ పోరాడగా..

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు శుభారంభం లభించినా సద్వినియోగం చేసుకోలేదు. మిడిలార్డర్ చేతులెత్తేగా టీమిండియా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి167 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(28) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(46) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఫామ్ లేమితో తంటాలు పడుతున్న గిల్.. ఎట్టకేలకు క్రీజులో నిలిచి జట్టును ఆదుకున్నాడు. మిడిలార్డర్‌లో శివం దూబే(22), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(20)లు ఫర్వాలేదనిపించారు. ఆఖర్లో అక్షర్ పటేల్(21 నాటౌట్) ధనాధన్ ఆడడంతో టీమిండియా పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది.

## ఆర్సీబీకి స్వదేశీ కోచ్..




**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన నిర్ణయం తీసుకుంది. గత మూడు సీజన్లుగాకోచింగ్ ఇస్తున్న కాదని కొత్తగా ప్రధాన కోచ్‌ను నియమించుకుంది. తమిళనాడుకు చెందిన మలోలానన్ రంగరాజన్‌ను పగ్గాలు అప్పగించింది. ల్యాక్ విలియమ్స్ స్థానంలో అతడు బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ విషయాన్ని గురువారం ఫ్రాంచైజీ ఎక్స్ వేదికగా వెల్లడించింది.

ఉన్నట్టుండి కొత్త కోచ్ నియామకంపై సందేహాలకు తావిచ్చింది. అయితే.. ఆస్ట్రేలియాకు చెందిన విలియమ్స్ మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రయికర్స్‌కు కోచింగ్ ఇస్తున్న అతడు డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌కు అందుబాటులో ఉండే అవకాశాలు లేవు. అందుకే రంగరాజన్‌ను ఎంపిక చేశామని ఆర్సీబీ యాజమాన్యం స్పష్టతనిచ్చింది.

తమిళనాడు మాజీ క్రికెటర్ అయిన రంగరాజన్‌కు ఫ్రాంచైజీ క్రికెట్‌పై మంచి పట్టుంది. గత ఆరేళ్లలో ఆయన పలు జట్లకు కోచింగ్ ఇచ్చాడు. రెండేళ్లుగా మహిళల జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరించాడు. ఆయన అనుభవం ఆర్సీబీకి ఉపయుక్తం కానుందని భావించిన యాజమాన్యం కొత్త కోచ్‌గా తీసుకుంది. రంగరాజన్‌ను కోచ్‌గా నియమించడం పట్ల బెంగళూరు కెప్టెన్ స్మృతి మంధాన సంతోషం వ్యక్తం చేసింది.

'రంగరాజన్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ఆయనతో క్రికెట్ గురించి చర్చించడాన్ని ఎంతో ఆస్వాదించేదాన్ని. గత మూడేళ్లుగా ఆయన మహిళా క్రికెటర్లపై ఆయన సానుకూల దృక్పథంతో ఉంటూ వస్తున్నాడు. అందుకే.. రంగరాజన్‌తో కలిసి పనిచేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. ఆయన మార్గనిర్దేశనంలో ఆర్సీబీ గొప్పగా ఆడుతుందని నమ్ముతున్నా' అని మంధాన వెల్లడించింది. రెండో సీజన్‌లో ఆర్సీబీని విజేతగా నిలిపిన మంధాన టీ20ల్లో ఫ్రాంచైజీ కలను సాకారం చేసింది. అయితే.. మూడో సీజన్‌లో మాత్రం నిరాశపరిచిన బెంగళూరు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.

## మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు ఈడీ షాక్..

### బెట్టింగ్ యాప్ కేసులో ఆస్తులు అటాచ్..!



**న్యూఢిల్లీ:** భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. బెట్టింగ్ యాప్ కేసులో ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ సైట్ వన్ ఎక్స్‌బెట్ కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్తిని, రూ.6.64 కోట్ల విలువైన రైనా మ్యూచువల్ ఫండ్స్‌ను జప్తు చేసేందుకు ఈడీ తాత్కాలిక ఉత్తర్వు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించింది. దర్యాప్తు సమయంలో వారి వాంగ్మూలాలు నమోదు చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన పలు కేసులను ఈడీ ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నది. ఇలాంటి బెట్టింగ్ యాప్స్ చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు దోహదపడుతాయని కేంద్ర దర్యాప్తు సంస్థ భావిస్తున్నది. ఈ యాప్‌లో లక్షలాది మంది వ్యక్తులు, పెట్టుబడిదారులను రూ.కోట్లు మోసం చేశాయని, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. బెట్టింగ్స్ యాప్స్‌కు మద్దతుగా పలువురు ప్రముఖ సినీతారలు, క్రికెటర్లు ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో కేంద్ర దర్యాప్తు సంస్థ.. ఇప్పటికే నమోదైన కేసుల ఆధారంగా రంగంలోకి విచారణ జరుపుతున్నది. ఇందులో భాగంగా పలువురు సినీ తారలు, మాజీ క్రికెటర్ల పాత్రపై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఇప్పటికే పలువురు నటీనటులు, క్రికెటర్లకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. దాని ప్రతినిధులను బెట్టింగ్‌ను ప్రోత్సహించేలా ఇద్దరు మాజీ క్రికెటర్లతో ఎండార్స్‌మెంట్ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లుగా ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరితో పాటు ఇదే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో గతంలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటీనటులు సోనుసూద్, ఊర్వశి రౌతేలా, మిమి చక్రవర్తి, అంకుష్ హజ్రాతో పాటు పలువురిని ప్రశ్నించిన విషయం తెలిసిందే.

# రాష్ట్రపతిని కలిసిన భారత మహిళల జట్టు..

### కప్‌ను ద్రౌపది ముర్ముకు అందించిన హర్మన్‌ప్రీత్..!

**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ప్రపంచకప్ విజేత భారత మహిళల జట్టు గురువారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా చారిత్రక విజయం సాధించిన జట్టును రాష్ట్రపతి అభినందించారు. ప్రధానిని ఆయన నివాసంలో బుధవారం టీమిండియా కలిసిన విషయం తెలిసిందే. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని టీమిండియా 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి టైటిల్‌ను సాధించింది. ఈ సందర్భంగా భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ భారత జట్టు జెర్సీని ప్రెసిడెంట్ ద్రౌపది




ముర్ముకు అందించారు. మహిళలు చరిత్ర సృష్టించారని, యువ తరానికి ఆదర్శంగా నిలిచారంటూ జట్టును ద్రౌపది ముర్ము అభినందించారు.

కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. తమకు ఈ టోర్నీ ప్రత్యేకమైందని తెలిపింది. టీమ్ గొప్ప విషయం ఏమిటంటే.. ఐసీసీ వరల్డ్ కప్ భారత్‌లో జరుగుతుందని తెలిసిన క్షణం నుంచి.. ఏదేమైనా దేశం కోసం ఈ ట్రోఫీని గెలుస్తామని తామంతా నిర్ణయించుకున్నామని పేర్కొంది. ఈ రోజు మా జీవితంలోని అతిపెద్ద క్షణాన్ని మీతో పంచుకోవడం అద్భుతంగా అనిపిస్తుందని.. రాష్ట్రపతి భవన్‌కు మరోసారి పిలిచినందుకు ధన్యవాదాలు తెలిపింది. ట్రోఫీని ప్రెసిడెంట్‌కు అందించడం గౌర్వంగా ఉందని హర్మన్ చెప్పింది.

# అఖండ-2పై ఆసక్తికర పోస్ట్

## మూవీలో శంకర్ మహదేవ్, కైలాశ్ ఖేర్ పాటలు



**టాకీస్:** తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమై పోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.

# బాక్సాఫీస్ వార్ అన్నది మీడియా సృష్టి

## ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్

**టాకీస్:** బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి



విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుంద నేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

# 'కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూత

**టాకీస్:** శాండల్‌వుడ్‌లో విషాదం నెలకొంది. కన్నడ నటుడు, 'కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కన్నడ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హరీశ్ రాయ్ తన సుదీర్ఘ నట జీవితంలో ఎన్నో



సినిమాల్లో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. 'ఓం' (1995) సినిమాలో డాన్ రాయ్‌గా, 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా గా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాయి. మూడేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో హరీశ్ రాయ్ తన అనారోగ్య పరిస్థితిని వెల్లడించారు. ఆర్థిక సాయం చేయాలని ఆయన సినీ ప్రముఖులను కోరగా, పలువురు హీరోలు స్పందించి సహాయం అందించారు. కేజీఎఫ్‌లో హరీశ్ రాయ్ గడ్డం పెంచడానికి కూడా ఒక కారణం ఉంది. ఆ టైంలో అతడు క్యాన్సర్‌తో బాధ పడుతుండగా.. క్యాన్సర్ వలన గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచానంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.



# కోలీవుడ్‌నే నమ్ముకున్న బుట్టబొమ్మ

టాకీస్: రాధేశ్యామ్ రిలీజ్‌కు ముందు కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్నారు పూజా హెగ్డే. కానీ ఆ సినిమా ఫెయిల్యూర్ అరవింద ఆశలు ఆవిరి చేసేసింది. రాధేశ్యామ్ సూపర్ హిట్ అయితే పాన్ ఇండియా హీరోయిన్‌గా బిజీ అవ్వొచ్చని భావించిన బుట్టబొమ్మకు షాక్ తగిలింది. ఆ తరువాత నార్త్ సినిమాలు కూడా ఫెయిల్ అవ్వటంతో పూజా కెరీర్ పూర్తిగా గాడి తప్పింది. కొంత కాలం సౌత్, నార్త్ ఇండస్ట్రీలో పూజ పేరే వినిపంచలేదు. ఈ పరిస్థితుల్లో తమిళ సినిమా అరవిందకు మళ్లీ ఛాన్స్ ఇచ్చింది. రెట్రో సినిమాలో చేసిన వింటేజ్ రోల్, కూలీ సినిమాలో స్పెషల్ సాంగ్ పూజ పేరును మరోసారి ట్రెండింగ్‌లోకి తీసుకువచ్చాయి. తనకు మళ్లీ లైఫ్ ఇచ్చిన కోలీవుడ్ మీద ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారు పూజ. ప్రజెంట్ ఈ బ్యూటీ చేస్తున్న సినిమాల్లో ఎక్కువగా తమిళ సినిమాలే ఉన్నాయి. విజయ్ జననాయగన్ షూటింగ్ ఆల్రెడీ పూర్తయ్యింది. లారెన్స్ కాంచన-4లో నటిస్తున్న విషయం ఆల్రెడీ కన్ఫార్మ్ అయ్యింది. ఇప్పుడు మరోక్రేజీ ప్రాజెక్ట్ ఈ బ్యూటీ కిట్టీలో చేరింది. ధనుష్ హీరోగా అమరన్ ఫేమ్ రాజ్‌కుమార్ పెరియాసామి రూపొందిస్తున్న సినిమాలో హీరోయిన్‌గా పూజ హెగ్డే పేరునే ఫైనల్ చేశారట మేకర్స్.

MOVIE TIME

# దుల్కర్ కాంత మూవీ ట్రైలర్ విడుదల



**టాకీస్:** మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ , దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నాడు. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. 'ఊదిపడేయ దానికి నేను మట్టిని కాదు.. పర్వతాన్ని..' అంటూ దుల్కర్ చెప్పే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.

# 'ఎస్ఎస్ఎంబి 29' మూవీపై వీడిన ఉత్కంఠ

## 15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి

**టాకీస్:** ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్



నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

## తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన

# కుంభమేళా మోనాలిసా

**టాకీస్:** సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది .ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.